# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
19-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 2

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# రేవంత్ ఆరేళ్ల సీఎం!



2029 లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

జమిలి ఎన్నికల కారణం

ఢిల్లీలోనే స్పష్టం చేసిన తెలంగాణ సీఎం

**తెలంగాణలో షెడ్యూల్ ప్రకారం అసెంబ్లీ ఎన్నికలు జరగవా? 2028లో ఎన్నికలు జరిగే అవకాశం లేదా? ఆ తరువాత సంవత్సరం సార్వత్రిక ఎన్నికలతో పాటు జరుగుతాయా? తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెనుక దాగి ఉన్న పరమార్థం ఏంటి? ఆయనకు పూర్తి సమాచారం ఉందా? తాజాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. 2028లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉండవని తేల్చేశారు.**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని తేల్చి చెప్పారు. ఒక విపక్ష సీఎం వచ్చి ఢిల్లీ వేదికగా ఈ వ్యాఖ్యలు చేయడం జాతీయ స్థాయిలో హాట్ టాపిక్ అవుతోంది. రాజకీయంగా విస్తృత చర్చకు దారితీస్తోంది.

**గత కొన్నేళ్లుగా ప్రచారం..**

2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జమిలి ఎన్నికల వార్తలు వస్తూనే ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్రాలకు ఒకేసారి పోలింగ్ నిర్వహించాలన్నదే ఈ జమిలి ముఖ్య ఉద్దేశ్యం. అయితే రకరకాలుగా దీనిపై చర్చ నడుస్తూనే ఉంది.

- మిగతా3వ పేజీలో

2లో



# స్విమ్మింగ్ పూల్‌లో డ్రగ్స్?

## మొయినాబాద్ ఫాంహౌస్ లో కాల్పుల కలకలం అందుకేనా?

- ఆ సమయంలోనే స్విమ్మింగ్‌పూల్‌లో డ్రగ్స్ పడేసిన నిందితులు?
- సోదాలకు ముందే కొందరు వెళ్లిపోయారా?
- సీసీ కెమెరాలు, కాల్‌డేటా పరిశీలిస్తున్న సిట్
- కస్టడీ పిటిషనపై వాడీవేడి వాదనలు.. తీర్పు రేపు
- ముగ్గురు నిందితులను 8 గంటలపైనే విచారించిన సిట్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** మొయినాబాద్ డ్రగ్స్ కేసులో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహితరెడ్డి ఫాంహౌస్‌లో సోదాలకు వెళ్లిన పోలీసులపై కాల్పులు జరగడానికి ప్రత్యేక కారణం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. పార్టీలో ఉన్న వారు కొద్ది సేపు పోలీసులు లోపలికి రాకుండా చూసేందుకే కాల్పులు ప్రారంభించారని, ఆ సమయంలో


- మిగతా 3వ పేజీలో

# టిడిపిలో డ్రగ్స్ కలవరం!

పార్టీకి భారీ డ్యామేజ్

సీఎం చంద్రబాబు ఆవేదన

ఇటువంటి వారిని పార్టీ మోయాలా అంటూ కామెంట్స్



2లో

# టిడిపిలోకి దగ్గుబాటి ఫ్యామిలీ?

- కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం పురందేశ్వరి కఠిన నిర్ణయం
- బిజెపిలో తగ్గిన ప్రాధాన్యం
- వచ్చే ఎన్నికల్లో కుమారుడి పొలిటికల్ ఎంట్రీ





# తుది నిర్ణయానికి విజయసాయిరెడ్డి!

చేరేది ఆ పార్టీలోనే

జూన్ తరువాత ఫుల్ క్లారిటీ

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

## తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం

- చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం
- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు.

- మిగతా 3వ పేజీలో

# రోజాకు వైసీపీలో కష్టమే!

రేవంత్ తో కరచలనం చేస్తారా?

జగన్మోహన్ రెడ్డి ఆగ్రహం

మహిళా నేతకు షాక్ తప్పదా?



మిగతా 2లో

## ఆర్డీవో పరిధిలోనే 'సాదాబైనామా'కు పరిష్కారం!

కొన్న వ్యక్తి తప్పు చేశాడని తేలితే క్రిమినల్ కేసులు

విక్రయించిన వ్యక్తి అఫిడవిట్ ఇవ్వాల్సిందే..

సాదాబైనామా అమలుకు నూతన మార్గదర్శకాలు

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

- డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా
- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున

3లో



# ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

- ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్ హతం
- ప్రకటించిన ఇజ్రాయిల్ రక్షణమంత్రి
- హర్మూజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య
- 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం
- అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్

3లో





# ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

(మొదటి పేజీ తరువాయి)

**టెహ్రాన్, (క్రైమ్ మిర్రర్):** సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనే మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారంనాడు ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరినైనా సరే ఎలాంటి అదనపు అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు ఆయన తెలిపారు. అయితే ఇస్మయిల్ ఖతీబ్ మృతి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. కాగా, ఇస్మయిల్ ఖతీబ్ మృతికి ఒక రోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఆయనతో పాటు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌జీసీ) పారామిలిటరీ దళం 'బసిజ్ ఫోర్స్' కమాండర్ గోలం రెజా సోలేమానీ, పెద్ద సంఖ్యలో మిలిటరీ ఉన్నతాధికారులు తమ దాడుల్లో మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆదేశంలోని 100 టార్గెట్లను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించే ప్రతిపాదనను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తోసిపుచ్చారు. శాంతికి ఇది సమయం కాదని, ఓటమిని అంగీకరించి నష్టపరిహారం ఇచ్చేంతవరకూ అమెరికా, ఇజ్రాయెల్‌తో శాంతి కుదరదని చెప్పారు. హోర్ముజ్ జలసంధిని మళ్లీ ప్రారంభించేందుకు అమెరికా సైన్యం భారీ సైనిక చర్యకు దిగింది. ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న కఠిన రక్షణ గల మిస్సైల్ స్థావరాలపై 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రే టర్ బాంబులను వరుసగా ప్రయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లో ఉన్న యాంటీ షిప్ క్రూజ్ మిస్సైళ్లు హోర్ముజ్ మార్గంలో ప్రయాణించే అంతర్జాతీయ నౌకలకు పెద్ద ముప్పుగా మా రినట్లు తెలిపింది. ఈ దాడులతో ఆ ముప్పును నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. అమెరికా ఇజ్రాయెల్ యుద్ధా నికి ప్రతిగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూ సివేయడంతో ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ప్రభావితమైంది.

## తుది నిర్ణయానికి విజయసాయిరెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)



**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో:** విజయసాయిరెడ్డి ఏ పార్టీలో చేరుతారు? సొంత పార్టీ పెట్టుకుంటారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారా? లేకుంటే బీజేపీలోకి వెళ్తారా? పొలిటికల్ వర్గాల్లో ఇదే ఆసక్తికర చర్చ. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు విజయసాయిరెడ్డి. ఆ పార్టీ సభ్యత్వంతో పాటు ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవిని సైతం వదులుకున్నారు. ఇకనుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పారు. రాజకీయాలకు పూర్తిగా గుడ్ బై చెప్పినట్టేనని తేల్చి చెప్పారు. కానీ ఆ మాట మీద ఉండలేకపోయారు. తరచూ పొలిటికల్ కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. మొన్న మధ్యాహ్నం మీడియా ముందుకు వచ్చి మళ్లీ పొలిటికల్ గా యాక్టివ్ అవుతానని తేల్చి చెప్పారు. అప్పటినుంచి విజయసాయిరెడ్డి పొలిటికల్ రీఎంట్రీ పై అనేక కథనాలు వస్తూనే ఉన్నాయి.

**సొంత పార్టీ వర్కౌట్ కాలే..**

ముందుగా తానే ఒక సొంత పార్టీ పెట్టేలా ప్లాన్ చేశారు విజయసాయిరెడ్డి. అయితే అది అంత సులువు కాదు కూడా. పైగా సొంత మీడియాను ఏర్పాటు చేస్తానని కూడా చెప్పారు. అది కూడా అంత సులువు కాదని తేలిపోయింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు పిలుపు వచ్చిందని.. తిరిగి యూటర్న్ తీసుకుంటున్నారని పొలిటికల్ వర్గాల్లో ఒక టాక్ బయటకు వచ్చింది. విజయసాయి రెడ్డి లాంటి నమ్మకస్తుడిని కోల్పోయి జగన్మోహన్ రెడ్డి ఇబ్బందులు పడుతుండడాన్ని సన్నిహితులు గుర్తించారని.. తిరిగి పార్టీలోకి తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డిని సూచించారని వార్తలు వచ్చాయి. కానీ క్షేత్రస్థాయిలో జగన్మోహన్ రెడ్డికి విజయసాయిరెడ్డి దగ్గర అయ్యే అవకాశాలు ఏవి కనిపించలేదు ఈ మధ్యలో.

**కూటమి నుంచి అభ్యంతరాలు..**

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆయన బిజెపిలో చేరుతారని ప్రచారం సాగుతోంది. కానీ ఏపీలోని టిడిపి తో పాటు జనసేన నుంచి అనేక అభ్యంతరాలు ఉన్నాయి. దీంతో బీజేపీ పెద్దలు విజయసాయిరెడ్డి చేరికను పెండింగ్లో పెట్టారని తెలుస్తోంది. అయితే జూన్ తర్వాత దేశ రాజకీయాల్లో మార్పులు సంభవించే అవకాశం ఉంది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు మే నెలలో జరగనున్నాయి. అందులో అస్సాంలో మాత్రమే బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. మిగతా రాష్ట్రాల్లో ఫైట్ కనిపిస్తోంది. ఒకవేళ బిజెపికి ప్రతికూల పరిస్థితులు ఎదురైతే మాత్రం రాజకీయాల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకూల ఫలితాలు వస్తే మాత్రం భారతీయ జనతా పార్టీ హవా కొనసాగనుంది.

**ఐదు రాష్ట్రాల ఫలితాలతో..**

పశ్చిమ బెంగాల్లో తృణముల్ కాంగ్రెస్ పార్టీతో హోరాహోరిగా తలపడుతోంది బిజెపి. ఒకవేళ అక్కడ బిజెపి ఓడిపోతే మాత్రం ఆ పార్టీకి షాక్ తప్పదు. మరోవైపు తమిళనాడులో డీఎంకే కూటమిలో కాంగ్రెస్ ఉంది. అక్కడ మరోసారి ఆ కూటమి అధికారంలోకి వస్తే ఇబ్బందికర పరిస్థితులు తప్పవు. కేరళలో ఆ పార్టీ ప్రభావం చాలా తక్కువ. అయితే ఇండియా కూటమి గెలుపు సాధిస్తే మాత్రం బిజెపి పునరాలోచనలో పడుతుంది. బలపడేందుకు చేరికలను ప్రోత్సహిస్తుంది. అలా విజయసాయిరెడ్డి బిజెపికి దగ్గర అయ్యేందుకు తప్పకుండా ప్రయత్నాలు చేస్తారు. ఆయన అంతిమంగా బిజెపికి చేరువ కావడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. బిజెపి పెద్దల ద్వారా తన పని కానివ్వడమే కాదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తానంటే టిడిపి తో పాటు జనసేన కూడా ఒప్పుకునే ఛాన్స్ కనిపిస్తోంది.

**వైసీపీలోకి నో ఛాన్స్..**

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విజయసాయిరెడ్డి వైసీపీలో చేరలేరు. ఆయన ఇచ్చిన సమాచారంతోనే మద్యం కుంభకోణంలో అరెస్టులు జరిగినట్లు వైసీపీకి కోపం ఉంది. అందుకే ఒకవేళ విజయసాయిరెడ్డి వస్తానని ముందుకు వచ్చినా జగన్మోహన్ రెడ్డి మాత్రం చేర్చుకునే ఛాన్స్ కనిపించడం లేదు. అందుకే బిజెపి పెద్దలపై విజయసాయిరెడ్డి ఒత్తిడి పెంచుతున్నట్లు సమాచారం. కూటమి నేతలను సర్ది చెప్పి విజయసాయిరెడ్డిని బిజెపిలోకి తీసుకుంటారని ప్రచారం నడుస్తోంది. అయితే ఏదైనా జూన్ తర్వాతే ఒక నిర్ణయానికి వచ్చే పరిస్థితి అయితే కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# రోజాకు వైసీపీలో కష్టమే!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో :** వైయస్సార్ కాంగ్రెస్ మాజీమంత్రి రోజాకు కొత్త ప్రమాదం ఎదురయింది.. ఆమెను పార్టీ నుంచి సాగనంపుతారు అన్న ప్రచారం నడుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. ఆమె తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. సహజంగా ఇది జగన్మోహన్ రెడ్డికి నచ్చదు. ఎందుకంటే రేవంత్ రెడ్డి తన మిత్రుడు కేసీఆర్ కు శత్రువు. ఆపై తన శత్రువు చంద్రబాబుకు సన్నిహితుడు. అటువంటి రేవంత్ తో కరచలనం చేశారు రోజా. అందుకే రోజాకు మున్ముందు కష్టాలు తప్పవని స్పష్టం అవుతుంది. ఎందుకంటే గతంలో రేవంత్ ఇచ్చిన విందుకు హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు శంకరగిరి మాన్యాలు పట్టించారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు మాజీ మంత్రి రోజాకు అదే పరిస్థితి వస్తుందన్న టాక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వినిపిస్తోంది.

**ఢిల్లీలో సీఎం రేవంత్..**

ప్రస్తుతం ఢిల్లీ టూర్ లో ఉన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఆయన పార్లమెంటుకు వెళ్లారు ఏదో పనిమీద. ఆ సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీమంత్రి ఆర్కే రోజా ఎదురుపడ్డారు. ఒకప్పుడు ఈ ఇద్దరు టిడిపిలో పనిచేసిన వారే. ఆపై సినీ యాక్టర్. పైగా మహిళా నేత. అందుకే రేవంత్ రెడ్డి చెల్లమ్మ అంటూ పలకరించారు. ఆయనే కాదు కొత్తగా రాజ్యసభకు తెలంగాణ నుంచి ప్రమోట్ అయిన ఏం నరేందర్ రెడ్డి కూడా రోజమ్మ అంటూ పలకరించారు. దీంతో రేవంత్ రెడ్డి తో పాటు నరేందర్ రెడ్డి



కి ఆమె షేక్ హ్యాండ్ ఇచ్చారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆమె బయటకు వెళ్లడమో.. లేకుంటే బలవంతంగా బయటకు పంపడం జరగడం ఖాయమన్న ప్రచారం నడుస్తోంది. 2023లో తెలంగాణకు సీఎం గారు రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఆ సమయంలో ఆయనకు శుభాకాంక్షలు చెప్పలేదు జగన్మోహన్ రెడ్డి. పైగా కొడాలి నాని లాంటి వారు మాకు అవసరం అనుకుంటే సోనియా గాంధీతో మాట్లాడుకుంటాం తప్ప.. రేవంత్ రెడ్డి తో తమకు పని ఏం అన్నట్టు మాట్లాడారు. పైగా రేవంత్ రెడ్డి ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ఎంపీలకు ఇచ్చిన విందుకు హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులకు తలంటారు జగన్మోహన్ రెడ్డి. ఆ తర్వాత వారికి ఎంపీ సీట్లు కూడా దక్కలేదు. ఇప్పుడు రోజాకు అదే పరిస్థితి వస్తుందన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది.

**విభిన్న రాజకీయం..**

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో స్పష్టమైన గీత కనిపిస్తోంది. చంద్రబాబుకు వ్యతిరేకి కెసిఆర్. అందుకే జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకిగా మారిపోయారు రేవంత్ రెడ్డి. ఎందుకంటే చంద్రబాబుకు వ్యతిరేకి కెసిఆర్.. రేవంత్ రెడ్డి సన్నిహితుడు కావడం జగన్మోహన్ రెడ్డికి మింగుడు పడని విషయం. అందుకే సాటి తెలుగు రాష్ట్ర సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి కనీసం పలకరించలేదు జగన్మోహన్ రెడ్డి. కేవలం ఆయన చంద్రబాబుకు సన్నిహితుడు అన్న కారణంతోనే పట్టించుకోలేదు జగన్. బద్ధ విరోధిగా రేవంత్ ను చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అటువంటి రేవంత్ ఇచ్చిన విందుకు హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను పక్కన పడేశారు జగన్. కచ్చితంగా ఇప్పుడు మాజీ మంత్రి రోజాను కూడా అలానే పక్కన పెట్టేస్తారు. ఎందుకంటే ఆమెను వ్యతిరేకిస్తున్నారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. కానీ ఎక్కడో తనను అభిమానిస్తున్నారన్న సాఫ్ట్ కార్నర్ తో రోజాను వెనుకేసుకొచ్చారు. కానీ అదే రోజా తనకు సన్నిహితుడైన కెసిఆర్ ను వ్యతిరేకించే రేవంత్ రెడ్డిని.. తాను ఆగర్భ శత్రువుగా భావించే చంద్రబాబుకు సన్నిహితుడైన తెలంగాణ సీఎంతో కారచలనం చేస్తే జగన్మోహన్ రెడ్డి ఊరుకుంటారా? కచ్చితంగా రోజాపై వేటు వేయడం ఖాయం. వచ్చే ఎన్నికల్లో ఆమెకు టికెట్ దక్కకపోవడం అంతకంటే నిజం. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# టిడిపిలోకి దగ్గుబాటి ఫ్యామిలీ?

**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో :** దగ్గుబాటి పురందేశ్వరి ఎందుకు కనిపించడం లేదు? ఆమె పొలిటికల్ గా కీలక నిర్ణయం తీసుకున్నారా? ఇకనుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకూడదని భావిస్తున్నారా? తన బదులు వారసుడిని రంగంలోకి దించాలని చూస్తున్నారా? గత కొద్దిరోజులుగా పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాజమండ్రిలో స్థానిక ఎంపీ పురందేశ్వరి కనిపించడం లేదని ఫ్లెక్సీలు వెలుస్తుండడం విశేషం. అయినా సరే పురందేశ్వరి కనిపించడం లేదు. దీంతో ఆమె కఠిన నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఆమె రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా గెలిచారు. అప్పటికే ఆమె బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నారు. తప్పకుండా ఆమెకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కుతుందన్న అంచనాలు ఉండేవి. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించాక ఆ ప్రచారమే ఎక్కువగా నడిచింది. కేంద్ర మంత్రిగా చాన్స్ ఇచ్చేందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి తొలగించారని టాక్ నడిచింది. కానీ అనూహ్యంగా ఏపీ నుంచి నర్సాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ కు బిజెపి తరఫున కేంద్ర మంత్రి పదవి దక్కింది.

**చంద్రబాబుతో విభేదించి..**

నందమూరి ఎన్టీ రామారావు వారసురాలిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు పురందేశ్వరి. తొలుత ఆమె భర్త వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. చంద్రబాబుతో కలిసి ఎన్టీఆర్ నాయకత్వాన్ని విభేదించారు. 1995లో తెలుగుదేశం పార్టీ సంక్షోభంలో చంద్రబాబుకు అండగా నిలిచారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. కానీ తరువాత చంద్రబాబును విభేదించి తన భార్య పురందేశ్వరి తో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఎంట్రీ ఇచ్చారు. 2004లో బాపట్ల పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు పురందేశ్వరి. అలా పార్లమెంటులో అడుగు పెట్టారు. 2009లో మాత్రం ప్రత్యేక పరిస్థితుల్లో విశాఖ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి రెండోసారి ఎంపీగా గెలిచారు. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ 2 లో కేంద్ర మంత్రిగా వ్యవహరించారు పురందేశ్వరి. అలా కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక పట్టు సాధించారు ఆమె. అయితే 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయింది. ఆ సమయంలోనే బిజెపిలోకి వచ్చారు పురందేశ్వరి. టిడిపి తో పొత్తులో భాగంగా రాజంపేట ఎంపీ అభ్యర్థిగా బిజెపి నుంచి బరిలో దిగి ఓడిపోయారు.

**బిజెపి రాష్ట్ర చీఫ్ గా ...**

అయితే 2018లో ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం పార్టీ. బిజెపిని విభేదించింది. బిజెపితో రాజకీయంగా తెలుగుదేశం పార్టీ విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. 2019లో వేర్వేరుగా పోటీచేసాయి ఆ రెండు పార్టీలు. ఆ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది తెలుగుదేశం పార్టీ. ఆ సమయంలో బిజెపిలో కొనసాగుతూ వచ్చారు పురందేశ్వరి. 2023లో సోము వీర్రాజు అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు నుంచి తొలగించబడ్డారు. ఆ సమయంలో దగ్గుబాటి పురందేశ్వరి ఏపీ బీజేపీ చీఫ్ గా నియమితులు అయ్యారు. తెలుగుదేశం పార్టీతో 2024లో బిజెపి పొత్తు వెనుక పురందేశ్వరి కృషి ఉంది. బిజెపితో పాటు జనసేన తెలుగుదేశం పార్టీతో పొత్తు కుదుర్చుకుంది. ఆ సమయంలో బిజెపి చీఫ్ గా ఉన్న పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. పురందేశ్వరి గెలిస్తే కచ్చితంగా కేంద్రమంత్రి అవుతారని అంచనాలు ఉండేవి. కానీ ఆమె రాజమండ్రి నుంచి గెలిచారు కానీ కేంద్ర మంత్రివర్గంలో ఆమెకు ఛాన్స్ దక్కలేదు. ఆపై జోడు పదవులు నేపథ్యంలో ఆనవాయితీ ప్రకారం బిజెపి రాష్ట్ర చీఫ్ పదవిని వదులుకోవాల్సి వచ్చింది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పురందేశ్వరికి ప్రాధాన్యం తగ్గినట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో పురందేశ్వరి వారసుడు తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం నడిచింది. 2029 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నారట ఆమె కుమారుడు. అందుకే తాను బిజెపిలో యాక్టివ్ గా ఉంటే కుమారుడి రాజకీయ జీవితానికి అడ్డంకిగా మారుతుందని భావించారట పురందేశ్వరి. అందుకే పూర్తిగా యాక్టివ్ తగ్గించారు. 2029 ఎన్నికలకు ముందు దగ్గుబాటి ఫ్యామిలీ టిడిపిలో చేరడం ఖాయమని ప్రచారం నడుస్తోంది. చూడాలి ఈ ప్రచారంలో ఎంత నిజం ఉందో?

## టిడిపిలో డ్రగ్స్ కలవరం!

క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో : ఏపీలో ప్రభుత్వ పెద్దలు బాగానే పనిచేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలతో పాటు ఎంపీల వ్యవహార శైలి కూటమికి ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా వరుసగా వస్తున్న లైంగిక ఆరోపణల నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టు బిగించాలని చూస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయడం ద్వారా కూటమిని ఎరకాటంలో పెట్టాలని చూస్తోంది. ప్రధానంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ డ్రగ్స్ వ్యవహారంతో టిడిపిలో ఒక్క రకమైన ఆందోళన కనిపిస్తోంది. పూర్తిగా డిఫెన్స్ లో పడిపోయింది ఆ పార్టీ. దాని నుంచి అధిగమించేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే దిద్దుబాటు చర్యలకు దిగింది. షోకాజ్ నోటీస్ జారీ చేసింది. ఐదు రోజుల్లో సమాధానం చెప్పాలని కోరింది. అయితే ఇప్పటికే రాష్ట్రంలో డ్రగ్స్ వ్యవహారం పెద్ద హాట్ టాపిక్ అవుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో గంజాయి రాజ్యమేలిందని.. దాని నుంచి నియంత్రించే ప్రయత్నాలు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఎంపీపై డ్రగ్స్ కేసు నమోదు కావడం ఆ పార్టీకి నిజంగా మైనస్.

**చంద్రబాబు సీరియస్..**

మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ విషయంలో సీరియస్ గా ఉన్నారు. పార్టీని ఇబ్బందుల్లో పెట్టిన ఇటువంటి వారిని మోయాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటివి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తద్వారా గట్టిగానే చర్యలకు దిగాలని భావిస్తున్నారట చంద్రబాబు. ముఖ్యంగా రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన వారితోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని కామెంట్స్ చేయడం ద్వారా చంద్రబాబు ఈ విషయంలో సీరియస్ గా ఉన్నారని అర్థమవుతోంది. క్రమశిక్షణ ఉల్లంఘించే వారిపై గతంలోనే చాలా ఫిర్యాదులు వచ్చాయని.. ఇకనుంచి సహించేది లేదని చెప్పడం ద్వారా చంద్రబాబు సీరియస్ యాక్షన్ లోకి దిగుతున్నట్లు అర్థమవుతోంది.

**సానుకూలతలు ఉన్నా..**

ప్రభుత్వంపై సానుకూలత ఉంది. ప్రభుత్వ పెద్దలపై సానుకూలత ఉంది. కానీ కొందరు ఎమ్మెల్యేలతో పాటు ఎంపీల వ్యవహార శైలి మాత్రం విమర్శలకు గురిచేస్తోంది. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ లైంగిక ఆరోపణలతో పాటు డ్రగ్స్ వంటి మరక టిడిపికి అంటుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఏ తరహా ఆరోపణలు అప్పట్లో కూటమి చేసిందో.. అదే తరహా ఆరోపణలు ఇప్పుడు

## ఆర్డీవో పరిధిలోనే 'సాదాబైనామా'కు పరిష్కారం!

భూముల క్రయవిక్రయాలకు సంబంధించి తెల్లకాగితంపై రాసుకున్న ఒప్పంద పత్రం సాదాబైనామా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను రూపొందించింది. భూభారతి నిబంధనల్లో స్వల్పంగా సవరణలు చేస్తూ ఈ మార్గదర్శకాలను సిద్ధం చేసింది. ఇందుకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేస్తూ నేడో, రేపో ఉత్తర్వులు వెలువడనున్నాయి. భూభారతి చట్టం నిబంధన-3, సెక్షన-3కి సవరణ చేయడం, ఆర్డీవో పరిధిలోనే సమస్య పరిష్కారం, విక్రయదారు నుంచి అఫిడవిట్ తప్పనిసరి చేయడం, కొనుగోలు చేసిన వ్యక్తి తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ కేసుతోపాటు ప్రభుత్వానికి చెల్లించిన ఫీజులను నిలిపివేడయం వంటి పలు అంశాలను కొత్త మార్గదర్శకాల్లో చేర్చినట్లు తెలిసింది. రాష్ట్రంలో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. 9,00,880 దరఖాస్తులు ఉంటే వాటిలో 8,99,032 దరఖాస్తులకు నోటీసులు జారీ చేశారు. ఇంకా 1848 దరఖాస్తులకు నోటీసులు ఇవ్వాల్సి ఉంది. మొత్తం దరఖాస్తుల్లో తహసీల్దార్ నుంచి ఆర్డీవో లాగినకు పంపినవి 32,030 (4శాతం) మాత్రమే. ఇందులో కేవలం 5,295 దరఖాస్తులనే ఆమోదించగా.. 26,735 అపరిష్కృతంగా ఉన్నాయి. తహసీల్దార్ నుంచి ఆర్డీవోకు వెళ్లిన దరఖాస్తుల్లో కేవలం 17 శాతమే ఆమోదించారు. అత్యధిక దరఖాస్తులు ఖమ్మం జిల్లా నుంచే సాదాబైనామా దరఖాస్తుల్లో ఖమ్మం జిల్లా నుంచి అత్యధికంగా 1,11,442 వచ్చాయి. అయితే, ఈ జిల్లాలో తహసీల్దార్ నుంచి ఆర్డీవో లాగినకు వెళ్లిన దరఖాస్తులు 51 మాత్రమే. ఇందులో ఏ ఒక్క దరఖాస్తునూ ఆమోదించలేదు. సూర్యాపేట జిల్లాలో 81,626 దరఖాస్తులు రాగా 491 మాత్రమే తహసీల్దార్ లాగిన నుంచి ఆర్డీవోకు పంపారు. వాటిలో 65 ఆమోదించగా 426 దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టారు. ఒక్క దరఖాస్తు కూడా ఆమోదించని జిల్లాల జాబితాలో రంగారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, వికారాబాద్, నిర్మల్, హనుమకొండ, వరంగల్, నాగర్‌కర్నూల్, నిజామాబాద్, భద్రాది కొత్తగూడెం, ములుగు, మేడ్చల్ మల్కాజిగిరి, పెద్దపల్లి, కొమరంభీం ఆసిఫాబాద్, ఖమ్మం ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో 5541 దరఖాస్తులు రాగా అందులో తహసీల్దార్ నుంచి ఆర్డీవో లాగినకు 69 దరఖాస్తులను పంపారు. అవన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 53,996 దరఖాస్తులు వస్తే తహసీల్దార్ నుంచి ఆర్డీవోకి వెళ్లింది కేవలం ఒక్క దరఖాస్తే. అది కూడా పెండింగ్‌లోనే ఉంది. సిద్దిపేట జిల్లాలో 44,583 దరఖాస్తులు రాగా 11652 దరఖాస్తులు తహసీల్దార్ నుంచి ఆర్డీవో లాగినకు వెళ్లాయి. 8832 పెండింగ్‌లో పెట్టారు. 2,820 ఆమోదించారు. అత్యధిక దరఖాస్తులు ఆమోదించిన జిల్లా ఇదొక్కటే. ఆ తర్వాత స్థానంలో సంగారెడ్డి జిల్లా ఉంది.

# వినియోగదారుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### కలెక్టరేట్ లో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

### వస్తువు ధర తెలుసుకోవడం ప్రతి వినియోగదారుడి హక్కు...

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి




**యాదాద్రి జిల్లా, మార్చి 18,క్రైమ్ మిర్రర్ :** నాణ్యమైన వస్తువులు, పరిమాణం,వస్తువుల ధర గురించి తెలుసుకునే హక్కు ప్రతి వినియోగదారుడుకి ఉంటుందని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో " సురక్షితమైన ఉత్పత్తులు, నమ్మకమైన వినియోగదారులు " అనే అంశ పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి మాట్లాడుతూ... వినియోగదారుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.కల్తీ వస్తువులను అధిగమించడానికి చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే ప్రపంచం వినియోగదారుల దినోత్సవానికి సార్ధకత అని తెలిపారు.నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు.ప్రతి శాఖ యొక్క సమాచారము తెలుసుకున్నప్పుడు అశాఖపై అవగాహన ఉంటుందని అన్నారు. సురక్షితమైన ఉత్పత్తులు మాత్రమే అందుబాటులో ఉండేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ.. అత్యధిక ప్రజలకు చెరువులో ఉండే శాఖ తమదే అని, గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులకు, సంఘ బంధం సభ్యులకు వినియోగదారుల హక్కుల గురించి తెలియజేశారు . ఫించన్లు,ఉపాధిహామీ పథకం క్రింద అర్హులకు వేతనాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి హరికృష్ణ, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,జిల్లా మెట్రాలజీ అధికారి వెంకటేశ్వర్లు, వినియోగదారుల ఫోరం సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అల్లందేవిచెరువు గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం ,మార్చి 18, (క్రైమ్ మిర్రర్ )::** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రజలందరికీ అల్లందేవి చెరువు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని అన్నారు. ప్రతి ఇంట సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## డి.పి.ఆర్.ఓ అరుంధతికి ఘన సన్మానం



**యాదాద్రి జిల్లా, మార్చి 18,క్రైమ్ మిర్రర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా డి పి ఆర్ ఓ యు. అరుంధతిని బుధవారం కలెక్టరేట్లో ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు శాలువా కప్పి మెమెంటోను వారికి అందజేశారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ.. మహిళా జిల్లా అధికారినిగా టియుడబ్ల్యూ జే (ఐ జే యు) ఆధ్వర్యంలో సన్మానించి గౌరవించినందుకు యూనియన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు యంబ. నరసింహులు,జిల్లా కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, ఐజేయు కౌన్సిల్ మెంబర్ జీవి.శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్, అక్రిడేషన్ కమిటీ మెంబర్ వెలిమినేటి.జహంగీర్, యూనియన్ జిల్లా మాజీ అధ్యక్షులు జి కృష్ణారెడ్డి, యూనియన్ నాయకులు కందుకూరు సోమయ్య,పురుగుల మల్లేశం,గుండు ప్రసాద్, తాళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

### పదవ వార్డు కౌన్సిలర్ దేప రమ్య రాజు

**చౌటుప్పల్,మార్చి 18, క్రైమ్ మిర్రర్ :** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రజలందరికీ చౌటుప్పల్ 10వ వార్డు కౌన్సిలర్ దేప రమ్య రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, ఈ సంవత్సరం కూడా విజయవంతంగా సాగిపోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ప్రజల సహకారంతో 10వ వార్డును మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని అన్నారు.ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



## అమావాస్య సందర్భంగా మార్కండేయ నగర్‌లో శ్రీ పోచమ్మ దేవాలయంలో ఘనంగా అన్న వితరణ కార్యక్రమం




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** అమావాస్య సందర్భంగా అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాల యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వ హించారు . ఈ సందర్భంగా తెల్లవారుజామున నుంచే దేవాలయంలో భక్తుల రద్దీ నెలకొని, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలా డింది.పూజా కార్యక్రమాల అనంతరం సాయంకాలం సమయంలో దేవాలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో అమావాస్య అన్న వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారి దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల కోసం సముచితంగా ఏర్పాట్లు చేసి, శుభ్రతతో, క్రమబద్ధంగా అన్నదానం నిర్వహించడం విశేషంగా నిలిచింది. దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి అమావాస్య సందర్భంగా ఈ అన్న వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. భక్తులకు సేవ చేయడం, ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం ఎంతో పుణ్యకార్యమని, ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విడెం రమేష్, కోట శ్యాం కుమార్,భాస కృష్ణ, కైరం కొండ శంకర్, కోట పవన్ కుమార్, శిరందాస్ నరేందర్, భూసం భానుచం దర్, గంజి విజయ్, ఉడుత సురేష్, రాఘవేందర్, స్థానిక ప్రజలు, యువత, మహిళలు, దేవాలయ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం మీద అమావాస్య పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ పూజలు, అన్న వితరణ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సేవా భావాన్ని చాటిచెప్పింది అని తెలిపారు.....

## చిన్నకాపర్తి సౌమ్య విద్యామందిర్ లో ముందస్తు ఉగాది వేడుకలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో బుధవారం ముందస్తుగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళమైన ఉగాది పచ్చడిని, భక్షాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా ఉగాది శుభాకాంక్షలు తెలుపుకొని పచ్చడిని సేవించి, భక్షాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ మాట్లాడుతూ జీవితంలో కష్టసుఖాలు, లాభనష్టాలు సర్వసాధారణమని, అన్నింటినీ సమంగా స్వీకరిస్తూ ప్రతిరోజును ఆనందంగా గడపాలని, ఉగాది స్ఫూర్తి, కొత్త లక్ష్యాలతో ముందడుగు వేయాలన్నారు. విద్యార్థులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ప్రాశస్త్యం, పంచాంగం, ఉగాది పచ్చడి విశిష్టత, సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు అన్నిరంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పండుగలు మన వారసత్వ సంపదగా భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వసంత ఋతువులో ఉగాది పర్వదినం రోజున చెట్లు పచ్చగా చిగురిస్తూ ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే ఉత్సాహం విద్యార్థుల జీవితాల్లో నిండి ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిణి, విద్యార్థులు బోగ ఆనంది, మెట్టు వర్షిత, ఆకుల సుప్రీత్, కొత్త ప్రణీత్, మెట్టు శివతేజ, కార్తీక్, దివ్యశ్రీ, కావ్య, ప్రణవి, రిచిత, శ్రీకృష్ణప్రియ, పవిత్ర, జ్యోతి, ఇందు, రిషా, వర్షిత, సహస్ర, శృతి, హన్సిక, ప్రతీక్, అలీన తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నప్రసాద సేవ నిర్వహించిన వాసవి వెల్ఫేర్ అసోసియేషన్






**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** మణికొండలో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ అమావాస్య రోజున నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమం బుధవారం (మార్చి 18)న కూడా ఘనంగా జరిగింది. అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ అన్నప్రసాద సేవ మధ్యాహ్నం 12 గంటల నుండి అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. గత రెండున్నర సంవత్సరాలుగా నిరంతరంగా ఈ అన్నప్రసాద సేవను నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మణికొండ ప్రాంతానికి చెందిన పలువురు వాసులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓలం యాదగిరి మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# మెయిన్ రోడ్డు వద్ద చలివేంద్రం ప్రారంభం

## కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద బుధవారం రోజు చలి వేంద్రంను ప్రారంభించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చలి వేంద్రం నిర్వాహకులు కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొప్పుల హరిదీప్ రెడ్డి.ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో వడ దెబ్బకు ఎంతో మంది అనారోగ్యం చెందుతారని సమయానికి నీరు త్రాగాలని లేదంటే ఆరోగ్య సమస్యలు ఎదురు అవుతాయని సూచించారు.బాట సారులకు దాహార్తి తీర్చడం గొప్ప విషయం అని, ఆత్మకూరు(ఎం) మండల ప్రజలకు కేహేచ్ఛ్ఆర్ చలివేంద్రంతో పాటు ఎంతో మందికి తమ వంతు సేవలను అందించడం అభినందనీయమని ప్రశంసించారు.ప్రజలలో ఉంటూ



ప్రజా సేవ చేయడం నా అదృష్టం అని, ప్రజా ఆశీస్సులు ఉన్నంత వరకు మేము మా కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముున్ముందు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,ఆత్మకూరు (ఎం)మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,జిల్లా నాయకులు భాష బోయిన ఉప్పలయ్య యాదవ్,కోరే బిక్షపతి,లగ్గాని రమేష్ గౌడ్,సోలిపురం అరుణ




ఉపేందర్ రెడ్డి,కాల మల్లేష్,కోల సత్తయ్య గౌడ్,పల్లెర్ల సత్యనారాయణ, కొండపల్లి అబ్బ సాయిలు,యాస అంజిరెడ్డి, సప్పిడీ పురుషోత్తం రెడ్డి,గట్టు శంకర్,బూడిది వెంకన్న,లోడి మధు,లోడీ పరుశరాములు,శివ మల్లేష్,లోడి శంకర్,గజ్జెల్లి మహేష్,ఎలిమినేటి మచ్చగిరి, కొమ్మరాజుల ఉదయ్,పంజాల సాయి,మరాఠీ దుర్గా రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్...

**రామన్నపేట, మార్చి 18(క్రైమ్ మిర్రర్):** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలని, ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నూతన ఆసుపత్రి భవనమునకు 40 కోట్ల రూపాయలు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలని, ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నూతన ఆసుపత్రి భవనమునకు 40 కోట్ల రూపాయలు కేటాయించాలని, అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించడానికి డాక్టర్స్ ను నియమించాలని, 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉండాలని, అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించడానికి పరికరాలు ఏర్పాటు చేయాలని, హాస్పిటల్స్ లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరుతూ గత 3 రోజులుగా రామన్నపేట మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో " నిరవధిక నిరాహార దీక్షలు " చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేష్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ల నరసింహ చారి, కందుల హన్మంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, నాగాటి ఉపేందర్, వేముల సైదులు, శానకొండ రామును కలిసి సంపూర్ణ మద్దతు




తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ పేదలకు కీలకంగా ఉపయోగపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి అనేక రకాల సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు వైద్యం అందడం లేదని అన్నారు. ఎ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్ గాంధీ లేదా హుస్మానియ హాస్పిటల్ కు పంపుతున్నారని అన్నారు. చాలా మంది హైదరాబాద్ కు పోలెక , ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించు కోవడానికి డబ్బులు లేక ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఈ బడ్జెట్లో 40 కోట్లు రూపాయలు కేటాయించాలని, 100 పడకల స్థాయికి రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని పెంచాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేసినారు. ప్రభుత్వం స్పందించిక పోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని నర్సింహ హెచ్చరించారు.



# యాదాద్రి కలెక్టర్ కి వినతిపత్రం అందచేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని బుధవారం రోజు కలిసి ఆలేరు పట్టణం మరియు మండల పరిధిలో ఉన్న సుమారు 1600 ల పేదప్రజల ఇళ్ల స్థలాలను మరియు భూములను 22-ఏ ఆక్ట్ 1908, పిఓటి ఆక్ట్ 1977 పేరుతో ప్రోహిబిటెడ్ జాబితాలో చేర్చగా పిఓటి చట్టాన్ని రద్దు చేసి భూములను రెగ్యులర్ చేయాలని కలెక్టర్ కి వినతిపత్రాన్ని అందజేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గ్యాదపక నాగరాజు,మాజీ ఎంపిటిసి రాం నర్సయ్య,ఆలేరు 1వ వార్డు కౌన్సిలర్ కొమ్మల మౌనిక హరీశ్, 3వ వార్డు కౌన్సిలర్ యాట శివ, 4వ వార్డు కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు,ఎండీ ఫయాజ్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రసంగించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం రోజు హైదరాబాద్ అసెంబ్లీలో ప్రసంగించినారు.వారు అసెంబ్లీలో నిషేధిత భూముల జాబితా వ్యవహారంలో బిఆర్ఎస్ బిజెపి చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించిన బీర్ల ఐలయ్య. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇండ్ల స్థలాలని కేటాయించిది.పేదల ఇండ్లు ఇళ్ల స్థలాల్లో నిషేదిత జాబితా గురించి పేదలకు అన్యాయం జరగకుండా ప్రజల పక్షాన అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



# లక్ష్యాన్ని ఎంచుకోండి విజయం వెతుక్కుంటూ వస్తుంది : సీఐ వెంకటేశ్వర్లు

### మండల ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు : సీఐ వెంకటేశ్వర్లు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఒక సంకల్పంతో లక్ష్యాన్ని సాధించేవరకు తమ పట్టును వదలకుండా ఉంటే విజయం అనేది వెతుక్కుంటూ వస్తుందన్నది ప్రతి విద్యార్థి గుర్తించుకోవాలని అన్నారు మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్, వెంకటేశ్వర్లు బుధవారం రోజు స్థానిక డిగ్రీ కళాశాలలో స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయం ఎలా సాధ్యం సక్సెస్ వెనుక దాగి ఉన్న రహస్యం, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తన సొంత విద్యార్థి దశలో లక్ష్యాన్ని సాధించుటకు చేసిన శ్రమ పట్టుదలను విద్యార్థుల ముందు వివరించారు. డిగ్రీ మూడవ సంవత్సరంలోనే 22 సంవత్సరాల వయసులో సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ గా ఎంపిక కావడం జరిగిందని, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్స్ లో చేరిన నేను నా లక్ష్యాన్ని మాత్రం వదులుకోలేదని, అందుకే సబ్ ఇన్స్పెక్టర్ నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరకు అనుకున్నది సాధించడం జరిగిందని దానికి నేను మీ ముందు ఒక నిదర్శనం అని అన్నారు. విద్యార్థులు ఎప్పుడు కూడా ఎంచుకున్న లక్ష్యానికి చేరే వరకు తమ పట్టుదల, కాన్సన్ట్రేషన్ తమ లక్ష్యంపై ఉంచి ముందుకు సాగినప్పుడే, విజయం మీ వెనుక వెతుక్కుంటూ వస్తుంది అనేది మర్చిపోవద్దని అన్నారు సిఐ వెంకటేశ్వర్లు. అసాధ్యం అన్న విషయాన్ని విద్యార్థులు తమ మెదడులో రానివ్వకుండా సక్సెస్ మరియు విన్నింగ్ తమ లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు, స్థానిక ఎస్సై పవన్ కుమార్ గైడెన్స్ మరియు సహాయం అందించడానికి ముందుంటారని తెలిపారు. స్పోర్ట్స్ డే లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు నోన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారు

### గోపి నగర్ బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడాలని

# డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం..

## బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో భూ కబ్జాలు కాకుండా కాపాడాలని బీసీ హాస్టల్ స్థలాన్ని,ప్రభుత్వ భూమి ని కాపాడి ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించిన బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎమ్మార్వో కి ప్రభుత్వ స్థలాలు ముఖ్యంగా బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎంఆర్ఓ కి విన్నవిస్తూ ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడి ప్రహరీ గోడలు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి పత్రం సమర్పించడం జరిగింది. గోపినగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణం ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయటానికి ప్రయత్నం జరిగిందని ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది . కళ్యాణమండపం పేదలకు నిర్మించడానికి కార్పొరేటర్, ఎమ్మెల్యే లు కూడా హామీ ఇవ్వడం జరిగింది. కళ్యాణమండపం ఫంక్షన్ హాల్ పేదలకు అనుకూలంగా ఉంటుందని విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది ముఖ్యంగా అంబేద్కర్ భవనం బీసీ హాస్టల్ మద్యన పక్కన ఖాళీ స్థలం ఉంది కమిటీ హాల్ కళ్యాణమండపం గురించి శాంక్షన్ అయినట్టు కూడా ఎమ్మెల్యే ద్వారా తెలిసింది దయచేసి ప్రహరీ గోడ నిర్మాణం చేసి ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడాలని మెమరండంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. పక్కనే స్కూల్ కూడా ఉంది ఆ స్కూల్లో పదవ తరగతి వరకు విస్తరిస్తే స్థలం కూడా అవసరం అవుతుంది. ప్రభుత్వ స్థలాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ కబ్జా కాకుండా కాపాడాలని పదేపదే తమరితో విన్నవించుకుంటున్నామని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు బట్టు రాజు, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి, రవీంద్ర చారి, సుభాష్ ,రవి చారి సతీష్ చారి పాల్గొనడం జరిగింది .


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# వంట గ్యాస్ సిలిండర్ల కొరత

గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సెంటర్లలో నో స్టాక్ బోర్డులు

గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సెంటర్ల చుట్టూ తీరుగుతున్న వినియోగదారులు

కట్టెల పోయ్యిలపై వంటలు

అసహనంతో రగులుతున్న మహిళలు

మహిళలతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడడం కష్టం






**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం మండల కేంద్రంలోని ఇండెన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మాణిక్య నిలయ ఇండెన్ గ్రామీణ వితరాక్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ముందు"నో స్టాక్"బోర్డు దర్శనం ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం కొరత లేదంటూ పార్లమెంటు సమావేశాలలో చెబుతున్నప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ కోసం నిత్యం గ్యాస్ ఆఫీసు చుట్టూ తీరుగుతున్న వినియోగదారులు. గ్యాస్ సిలిండర్లు లభించకపోవడంతో గ్రామిణా ప్రాంతాల్లోని మహిళలు కట్టెల పోయ్యిలపై వంటలు చేసుకుంటున్నారు. కట్టెలు కూడా దొరకు కూడా కొరత ఏర్పడవచ్చునని వాటికి కూడా ధరలు పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వాల ముందు చూపు లేకపోవడం నిర్లక్ష్యం వలననే ఈ గ్యాస్ కష్టాలు. సామాన్యులకు బహిరంగ మార్కెట్లో కొనుగోలు తలకుమించిన భారంగా మారింది. ప్రభుత్వాలు చెప్పేదోకటీ చెసేదోకటీ అంటున్న సామాన్య ప్రజలు.గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో వినియోగదారులకు కనీస మర్యాద లేదని, సరైన సమాచారం ఇవ్వటంలేదనీ, వినియోగదారులు సెంటర్లలో గ్యాస్ సమాచారం అడిగితే చీదరించుకో వడం, నీ ఇష్టం ఉన్న చోట చేప్పుకోమనీ అనడం జరుగుతుందని అంటున్న వినియోగదారులు.ఆన్లైన్ బుకింగులు ఎన్నిసార్లు చేసిన కాకపోవడం.చేసినను ఓటీపీ రాకపోవడంతో ఏమిచెయ్యాలో తెలియక ప్రజలు గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల చుట్టూ తిరగడం. ఏవేవో నెంబర్లు ప్రకటిస్తు ప్రజలను మభ్యపెడుతున్నా గ్యాస్ కార్పోరేషన్లు.కానీ ఏ నెంబర్ మన్నికలో లేవు. ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్న ప్రజలు.



## ఉప్పలపహాడ్ గ్రామంలో ముస్లింలకు రంజాన్ తోఫాలు అందచేత

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడ్ గ్రామంలో ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహాయ సహకారాలతో బీర్ల ఫౌండేషన్ అదినేత్రి బీర్ల అనిత కృషితో బుధవారం రోజు ఉదయం ముస్లిం సోదరులకు రంజాన్ తోపాలను సర్పంచ్ చిన్నం బీరప్ప చేతుల మీదుగా మహమ్మద్ ఎక్బాలు,మహమ్మద్ చోటే మియా,మహమ్మద్ మహబూబు,మహమ్మద్ యాకూబు,ముస్లిం సోదరులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు చిన్నం శ్రీనివాస్,తీగల స్వప్న , లోడే సునీత ,మాజీ ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు గుప్తా, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆకుల బిక్షం,తీగల అశోకు,లోడె శ్రీకాంత్,కడకంచి యాదయ్య , కడకంచి మల్లయ్య,తాళ్లపల్లి రామచంద్రు,తాళ్లపల్లి బిక్షం, కారోబార్ కడకంచి ఆంజనేయులు,గ్రామ సిబ్బంది మారయ్య,భాస్కర్,గంగాపురం దర్శన్,గుమ్మిడేల్లి బంధయ్య, తాళ్లపల్లి ఉమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సంతోషం వ్యక్త పరుస్తూ వారికి ధన్యవాదాలు తెలియ చేయడం జరిగింది.

## కాంగ్రెస్ ఆరుగ్యారంటీల అమలు కై బిజెపి నిరసన కార్యక్రమం...

డిప్యూటి కలెక్టరు మరియు తహసీల్దార్ కు మెమొరడం.....



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అవ్వడంతో తక్షణమే అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు బీజేపీ శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ నేతృత్వంలో శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్లలో నిరసనలు తెలియచేసి డిప్యూటి కలెక్టరు మరియు తహసీల్దారు కు మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో మదీనాగూడ డివిజన్ నుండి బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్ మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## భూముల రే సర్వేపై అవగాహన సదస్సులు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల, ఎడవెల్లి గ్రామాలలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో భూముల రీ సర్వే గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రీ సర్వే ద్వారా భూతగాదాలు లేకుండా భూ సరిహద్దులను ఏర్పాటు చేయటం జరుగుతుందని,ప్రతి రైతు భూమికి భూధార్ నెంబరు కూడా సర్వే పూర్తి అయిన తర్వాత కేటాయించాడు వుందని అన్నారు. రేయ్ సర్వేకు రైతులందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెదనెమిల సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, ఎడవెల్లి సర్పంచ్ జటంగి సరిత కృష్ణ, సహాయ సంచాలకులు సర్వే మరియు ల్యాండ్ రికార్డుల అధికారి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రకాష్ ,ఆర్ఐ హసన్ అహ్మద్,మండల సర్వేయర్,జిపిఓ కవిత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూరెళ్ల గ్రామ నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్డీఓ టి నాగిరెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి(డిఆర్డీఓ)టి నాగిరెడ్డి బుధవారం రోజు ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలోని గ్రామ నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీకీ సంబంధించి పలు సూచనలు చేశారు.వీరివెంటా ఏపీఓ బి రమేష్, టీఏ జే యాదిరెడ్డి, ఏఫ్ఏ ఎస్ యాదమ్మ ఉన్నారు.



## భారతి నగర్‌లో వెదురు హస్తకళా శిక్షణ కార్యక్రమం



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 18:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, సురక్ష సేవా సంఘం సౌజన్యంతో భారతి నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో వెదురు హస్తకళా తయారీ శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. శిక్షణ కార్యక్రమం చివరి రోజు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్, పటాన్‌చెరు నియోజకవర్గ పాస్టర్ల అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ మహిళలకు వెదురు తో హస్తకళా తయారీ విధానం, పర్యావరణ హితమైన దీపపు షెడ్ తయారీపై ప్రాయోగిక శిక్షణ అందించారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ముందుకు సాగాలని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలు శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇటువంటి



కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన నిర్వాహకులు, శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహలత, సంగారెడ్డి జిల్లా సురక్ష సేవా సంఘం ఇంచార్జి ఆరతి, వై డి సి ఇంచార్జి తులసి తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి గ్రామీణ మహిళల అభివృద్ధికి కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఎంసెట్,నీట్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ఇ.ఎల్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా...

ఈ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ ఈ భాస్కర్



**చౌటుప్పల్, మార్చి 18, క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు .చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద విద్యార్థుల కోసం ఉచిత ఎంసెట్ , నీట్ కోచింగ్ తరగతులను ప్రారంభిస్తున్నా మని తెలిపారు. మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలనే తమ కలను నిజం చేసుకునేందుకు ఈ ఉచిత శిక్షణ ఎంతో దోహదపడుతుందని, విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన కోచింగ్ అందజేయడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులను పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలపడమే ఈ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు తమ పూర్తి బయోడేటాతో 96344 43338 నంబర్‌కు వాట్సాప్ లో సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ లో కళ్యాణ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై లబ్ధిదారులకు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు అంతటి -దివ్య, ఏనుగు సంతోష, బోయిని నవ్య, చిలువేరు నాగమణి, చిలువేరు పూజ, చిలువేరు విజెత, ముగుదాల నవ్య, సోలాపురం శైలజ, వంగరి ప్రశాంతి, ఎర్రోళ్ల సిరి చందన, ఉప్పర గోని మానస, పందుల దీప్తి, నిదుర గాయత్రి చిలువేరు ప్రశాంతి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు సర్పంచ్ , ఎమ్మార్వో చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న పశువుల సంత వేలం




మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు గ్రామ పంచాయతీ వారిచే 2026 - 27 గురువారం నిర్వహించే పశువుల సంత వేలం ప్రభుత్వం నిర్ణయించిన ధర రాని కారణంగా ఈనెల 23 సోమవారం రోజు వాయిదా వేయడం జరిగిందని సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు..బహిరంగ వేలంలో కొత్తగా పాల్గొనే వారు 23 సోమవారం రోజున మధ్యాహ్నం 2 గంటల వరకు డీడీలు తీసి గ్రామ పంచాయతీలో ఇవ్వాలని ,,మధ్యాహ్నం 3 గంటలకు వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..

## భారతి నగర్ 'ఏ పార్క్'ను పరిశీలించిన సింధు ఆదర్శ్ రెడ్డి



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 18:** పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని భారతి నగర్ డివిజన్ ఎంఐజీ కాలనీలో ఉన్న 'ఏ పార్క్'ను మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సందర్శించారు. పార్క్‌లో ఉన్న సమస్యలను స్థానిక నివాసితులు వారి దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు. పార్క్‌లో శుభ్రత లోపాలు, సరైన నిర్వహణ లేకపోవడం, లైటింగ్ సమస్యలు, పిల్లల ఆటవస్తువుల మరమ్మతుల అవసరం వంటి అంశాలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. స్థానిక ప్రజలకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడిన సింధు ఆదర్శ్ రెడ్డి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో పార్క్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా సర్కిల్ అధ్యక్షురాలు రాణి యాదవ్, యూబీడీ సూపర్వైజర్ రాము మరియు కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన అలుగునూర్ విద్యార్థి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నవోదయ గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన గుండగాని సాత్విక్ ఎంపికైనట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పు నాగయ్య తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాత్విక్ పట్టుదలతో చదివి 89 మార్కులతో34 వ ర్యాంకుతో సీట్ సంపాదించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు తరగతికి తగిన సామర్థ్యాలు అందించడం జరుగుతుందని,పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్చాలని కోరారు. నవోదయ పాఠశాల సేటు సాధించిన సాత్విక్ ను హెచ్ఎం నాగయ్య తో పాటు ఉపాధ్యాయులు నారబోయిన నాగేశ్వర్ రావు , లింగాల శ్రీనివాస్,రేణుక లు అభినందించారు.

# మతసామరస్యానికి ప్రతీకగా తిరుమలాపూర్‌లో ఇఫ్తార్ విందులు: మాజీ సర్పంచ్ ఎరవేని రమేష్ ఉదారత...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** కులమతాలకు అతీతంగా, మానవత్వమే పరమావధిగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ (పి.డి) గ్రామం మతసామరస్యానికి వేదికైంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎరవేని రమేష్ ముస్లిం సోదరుల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకుంటూ వరుసగా రెండు రోజుల పాటు గ్రామంలోని రెండు మసీదుల్లో ఘనంగా ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేశారు.

**వరుసగా రెండో రోజు.. అంగరంగ వైభవంగా విందు**

గత రాత్రి (మంగళవారం) గ్రామంలోని మొదటి మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా, (బుధవారం) రెండవ మసీదులో అదే ఉత్సాహంతో విందును నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులందరూ ఒకే చోట చేరి, ప్రార్థనల అనంతరం ఈ విందులో పాల్గొన్నారు.?మత సామరస్యం: హిందూ-ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసి ఉండే సంస్కృతిని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

**ఆత్మీయ కలయిక:** మాజీ సర్పంచ్ రమేష్ స్వయంగా విందును పర్యవేక్షిస్తూ, అందరినీ ఆత్మీయంగా పలకరించడం గ్రామంలో చర్చనీయాంశమైంది.

**ప్రార్థనలు:** గ్రామం సుభిక్షంగా ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక దువాలు (ప్రార్థనలు) నిర్వహించారు. "పండగలు అంటే కేవలం వేడుకలు మాత్రమే కాదు, మనుషుల మధ్య ప్రేమను, సోదరభావాన్ని పెంచే సందర్భాలు. మా ఊరి ముస్లిం సోదరులతో కలిసి ఈ పవిత్ర మాసంలో సమయం గడపడం సంతోషంగా ఉంది." ఎరవేని రమేష్, మాజీ సర్పంచ్ ముస్లిం పెద్దలు మాట్లాడుతూ.. తమ పట్ల ప్రత్యేక అభిమానం చూపిస్తూ ప్రతి ఏటా అండగా నిలుస్తున్న ఎరవేని రమేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అకాల వడగళ్ల వర్షాలకు 150 మేకలు మృత్యువాత భారీగా పంట నష్టం





క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షాలకు నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో 150 మేకలు మృత్యువాత పడ్డాయి. అలాగే పోల్కంపల్లి గ్రామంలో రైతుల యొక్క మొక్కజొన్న పంట భారీ వర్షాలకు నేలకొరిగి నష్టం జరిగింది. బుధవారం పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆ గ్రామాలకు వెళ్లి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అరవింద్ కుమార్ మల్లేష్, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, పరిగి మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుందా అశోక్, మున్సిపల్ కౌన్సిలర్ రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, యువ నాయకులు మటన్ రాజశేఖర, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నేటితో ముగిసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాలు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచెర్ల గ్రామంలో ఏకశిలా పర్వతంపై వెలసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర పెద్ద జాతర ఉగాది బ్రహ్మోత్సవాలు నేటితో ముగిశాయి. గత పది రోజుల నుంచి ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ యొక్క మొక్కలు తీర్చుకోవడం జరిగింది. బుధవారం తెల్లవారుజామున భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బ్రహ్మోత్సవాలకు అటంకము కరిగిన కూడా భక్తులు బుధవారం అధిక సంఖ్యలో పాల్గొని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కుల్కచర్ల ఎస్ఐ వి రమేష్ కుమార్ వారి సిబ్బంది పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# గ్రామంలో నీటి నివారణకు చర్యలు తీసుకుంటాం

## కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి నివారణ చర్యలను తీసుకుంటామని కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా సింగిల్ ఫేస్ మోటర్ ను బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడు సభ్యులు గాదె లక్ష్మీ మైపాల్, శివ్వని.జంగమ్మ, ఎల్లయ్య కేశవులు శివ్వని వెంకట్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కేంద్రం

## రత్నం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊదరి మల్లేష్




**చౌటుప్పల్, మార్చి 18, క్రైమ్ మిర్రర్ :** హైదరాబాద్లో హాస్టళ్ళలో ఉంటూ, గ్రామాల నుంచి హైదరాబాద్ కి వెళ్ళి వస్తూ, నానా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని రత్నం ఫౌండేషన్ ముందు చూపుతో మునుగోడు నియోజకవర్గ విద్యార్థుల కు చౌటుప్పల్ కేంద్రంగా వివిధ సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఐఐటి-జేఈఈ/నీట్/ఎంసెట్ పరీక్షలకు విద్యార్థులకు 45 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు అందించబోతుందని, కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని రత్నం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊదరి మల్లేష్ తెలిపారు. మార్చి 16 నుండి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. కోచింగ్ కు వచ్చిన విద్యార్థులకు ఉచిత మెటీరియల్ అందించబడుతుందని అన్నారు. అలాగే కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్ నిర్వహించి మొదటి బహుమతిగా 5,016 రూపాయలు, రెండవ బహుమతిగా 2,516 రూపాయలు ఇవ్వబడుతుందని తెలిపారు. వివరాలకు9000163356,9133016336 నెంబర్లకి సంప్రదించవచ్చునని రత్నం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊదరి మల్లేష్ తెలిపారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గిరిజన ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ అధ్యక్షులు భూక్యా భిక్షపతి రాథోడ్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర గిరిజన ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ అధ్యక్షులు పాలేరు గిరిజన ప్రెసిడెంట్ భూక్యా భిక్షపతి రాథోడ్ పాలేరు నియోజకవర్గ ప్రజలకు,బుధవారం రాష్ట్ర ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలె జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భూక్యా భిక్షపతి రాథోడ్ పునరుద్ఘాటించారు. రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని ఆయన రాష్ట్ర నిరుపేద ప్రజలకు రైతన్నలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు

# రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :**రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది . ఇట్టి సమావేశంలో నూతన కార్యవర్గం అధ్యక్షులుగా జిటి గోపాల చార్యులు , సెక్రెటరీ ఆర్ వెంకటేశ్వరరావు , ట్రెజరర్ వి కోటేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఆర్ఎఫ్ అనుబంధంగా ఉన్నది , కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సంస్థ నుండి విడిపోయి ప్రస్తుతం ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ కు అనుబంధంగా మారుటకు అందరూ సభ్యులు ఆమోదంతో ఈ సంస్థలో చేరడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు .

# ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి: అత్తాపూర్ డీసీ సమ్మయ్య

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గనగర్‌లో బుధవారం ఈవేస్ట్ సేకరణ, రీసైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్తాపూర్ డీసీ సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది చురుగ్గా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక కాలంలో పెరిగిపోతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెద్ద ముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపయోగంగా ఉన్న పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ భాగాలు, వైర్లు, బ్యాటరీలను ఇష్టారాజ్యంగా పారవేయడం వల్ల నేల, భూగర్భ జాలాలు కలుషితం అవుతాయని, అందుకే వాటిని శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఫీల్డ్ ఆసిస్టెట్, కమ్యూనిటీ ఆర్గనైజర్ రిసోర్స్ పర్సన్, జవాన్ శేఖర్‌తో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొని ఇంటింటికి తిరిగి ఈ వేస్ట్‌ను సేకరించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎలక్ట్రానిక్ వస్తువులను పర్యావరణ హితదంగా ఎలా డిస్పోజ్ చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్, సిఓలు, ఆర్పీలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల అభివృద్ధికి కృషి

## ఈద్ ముబారక్ కిట్లను అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 18 (క్రైమ్ మిర్రర్) :** ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈద్ ముబారక్ కిట్లను ఆయన బుధవారం బేగంపేట ప్రకాష్ నగర్ లోని ముస్లిం మహిళలకు అందజేశారు. వారికి రంజాన్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ముస్లిమ్స్ కోసం ప్రభుత్వం ప్రకటించిన పథకాలను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పర్వేజ్, నరేష్ ,అలీ, రమాదేవి, తోచర్, జాన్, సుజిత్ గౌడ్, అరుణ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, స్వామి వారి యొక్క ఆశీస్సులు పరిగి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలానగర్ పోలీసుల అవగాహన కార్యక్రమం..!

### యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తమ ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలి

### ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, బాలానగర్ సీఐ నర్సింహా రాజు





**బాలానగర్, మార్చి 18 (క్రైమ్ మిర్రర్) :** 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో 'సైబర్ క్రైమ్ - మాదక ద్రవ్యాల దుర్వినియోగం' పై అవగాహన కార్యక్రమం బాలానగర్ పరిధిలోని విజన్ మోడల్ హై స్కూల్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తాయని మత్తుకు బానిసలైతే నేరాలు, ఆకృత్యాలకు దారి తీస్తాయని ఏసీపీ అన్నారు. మాదకద్రవేయులకు దూరంగా ఉండి తమ ఉజ్వల భవిష్యత్తును సంరక్షించుకోవాలని అయన సూచించారు. యువతకు ఎంతో భవిష్యత్తు ఉందని ఈ క్రమంలో ప్రస్తుత సమాజంలో ఎంతో అప్రమత్తతగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఏసీపీ నరేష్ రెడ్డి సూచించారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం సామాజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తుందని మత్తుపదార్థాలు సమాజంలో వినాశకం మైన ప్రభావాన్ని చూపుతున్నాయని, వాటి నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సీఐ రాజు సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం సైబరాబాద్ పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చైల్డ్ రైట్స్, పోక్సో చట్టాల గురించి, విద్యార్థుల పై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో సూచించారు. తదుపరి బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరని, ఇది ప్రమాద సమయాల్లో తలకు తీవ్రమైన గాయాలు కాకుండా, మెదడు దెబ్బతినకుండా రక్షిస్తుందని, హెల్మెట్ ధరించడం వల్ల మరణ ప్రమాదాన్ని 63-88% వరకు తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఇది కేవలం చట్టపరమైన నియమం మాత్రమే కాదని, మీ కుటుంబ భద్రతకు బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ మోడల్ హై స్కూల్ కరెస్పాండెంట్ రాజేష్ బాబు, బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, స్థానిక నాయకులు పులి శివ కుమార్ గౌడ్, సదా గౌడ్, శ్రీకాంత్ గౌడ్, స్కూల్ టీచర్స్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హై టెన్షన్ రోడ్డు లో నిర్మించిన శిల్ప బృందావనం గేట్లను వెంటనే తొలగించాలి

### నిరసన చేపట్టిన శంషీగూడ ప్రజలు

**కూకట్ పల్లి, మార్చ్ 18 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి మున్సిపల్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని శంషీ గూడ కు చెందిన ప్రజలు బుధవారం శిల్ప బృందావనం గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ప్రగతి నగర్ లోని ప్రణీత్ ఆంటీలియా తరహాలో శంషీగూడలో శిల్పా బృందావనం, సాయి హిల్స్ వాసులు కూడా రహదారిని కబ్జా చేసి గేట్లను ఏర్పాటు చేసరని ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు రోడ్డెక్కారు. ఈ శంషీ గూడా గ్రామ ప్రజలు మాట్లాడుతూ శనివారం, ఆదివారాలు వస్తే శంషీ గూడ నుండి ఎల్లమ్మబండ కు వెళ్లడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుందని ఆరోపించారు. శిల్ప బృందావన్ నివాసాలు అన్ని హెచ్ఎండిఏ లేఔట్ తో ఏర్పాటుచేసి గేటెడ్ కమ్యూనిటీ అంటూ రహదారిని మూసివేసారని అన్నారు. అదేవిధంగా సాయి హిల్స్ వాసులు కూడా రోడ్డు పై గోడ నిర్మాణం చేపట్టడం పైన ఇప్పటికే డిప్యూటీ కమిషనకు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. తమకు స్పీకింగ్ ఆర్డర్లలో తోపాటు వీటిని తొలగించాలని ఆదేశాలు ఉన్న ఎవరూ పట్టించుకోకపోవడంతో హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను సైతం ఆశ్రయించి ఫిర్యాదు చేశామని తెలిపారు. వీటి పైన విచారణ జరిపి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఈ రోడ్డును ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని దీని ద్వారా మియాపూర్ నుండి వచ్చేవారు నేరుగా గాజులరామారం వెళ్లేందుకు వీలు ఉంటుందని తెలిపారు. శిల్ప బృందావన్ లో ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఆలయానికి భక్తులు రాకుండా సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ధర్మకర్తగా వ్యవహరిస్తూ ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నాడని ఆరోపించారు. లోపల ఉన్న పార్కును సైతం అభివృద్ధి చేసి కాలనీవాసులు అందరికీ ఉపయోగపడేలా చూడాలని అన్నారు. గేట్లు ఏర్పాటుచేసి లోపల జరిగే తతంగం పైన ప్రభుత్వం విచారణ చేపట్టి వీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దార్గుపల్లి గోపాల్, దార్గుపల్లి సురేందర్, సుధాకర్, ప్రభాకర్, శ్యామ్ రావు, లింగం, కె.సత్యనారాయణ, భీమ్ రావు , గణేష్, కృష్ణ, జె. ప్రభాకర్, ఎం.దర్శన్, డి ప్రభాకర్, ఎం.రమేష్, కె పోచయ్య, జె.కిరణ్, కె రవి అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ కిట్లు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహబూబియా మసీద్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ముస్లింలకు రంజాన్ కిట్లను ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం సర్పంచ్ లోడే రఘు, గుడ్డి మల్కాపురం సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మందుగుల బాలకృష్ణ, ముద్దంగుల నరసింహ, ధనరాజ్ గౌడ్, వార్డ్ మెంబర్లు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, నీళ్ల అనిత శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, బాలగోని మల్లేష్, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఆసం, రహీమ్ షరీఫ్, మొహమ్మద్ హర్షద్, మూసాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ కి పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 18(క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ సంస్థాన్ నారాయణపురం విచ్చేసిన సందర్భంగా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్, ప్రధాన కార్యదర్శి గర్దాస్ రాఘవేంద్ర,ఏలే నరసింహ, 4వ వార్డ్ నెంబర్ సురపల్లి వెంకటేష్, పత్రిక విలేకర్ సింగం కృష్ణ, గర్దాస్ రంజిత్, సూరపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు



# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ఉండలేమంటూ స్థానికుల ఆవేదన

**కూకట్ పల్లి, మార్చి 18 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి, రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరుబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి



పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు, స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళ్తున్నారని వాపోతున్నారు. ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొంటున్నారు. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారలు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## జీవన ఉపాధి కోల్పోతున్న తీగల వంతెన షాపుల బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్,కమిషనర్లకు వినతి పత్రం

### బాధితులకు అండగా మూడు డివిజన్ల కార్పొరేటర్లు

### న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన జిల్లాకలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం కార్పొరేషన్ 3 పట్టణ ప్రాంత పరిధిలోని కాల్వఒడ్డు లో ఉన్న మోతి మస్జీద్ షాపింగ్ కాంప్లెక్స్ లో నూతనంగా నిర్మాణం అవుతున్న తీగల వంతెన బ్రిడ్జితో అడ్డుగా ఉన్న అనేక షాపులను తీసే దిశగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయటం జరిగింది. దీనిపై జీవన ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్న ఆ షాపు యజమానులు గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్లుస్పందించి నయా బజార్ కళాశాల, ఎస్టి హాస్టల్ ఆవరణ, కూరగాయల మార్కెట్ ప్రదేశంలో ఏదో ఒక ప్రత్యామ్నాయ మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారనికానీ దానిపై ఇంతవరకు ఎటువంటి ప్రక్షాళన చేయని దుర్భర పరిస్థితులలో ఆందోళనకు గురవుతున్న ఆ కుటుంబాలు బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో మూడవ పట్టణ డివిజన్ కార్పొరేటర్లు తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ నాగేశ్వరరావు ఎల్లంపల్లి వెంకటరావు తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కమిషనర్ అభిషేక్ అగస్త్య, మరియు మేయర్ కు వినతి పత్రంతో తమ గోడు వినిపించారుదీనిపై స్పందించిన అధికారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని త్వరలో పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసి తప్పకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె జానీ మియా,ఎస్.కె సత్తార్ మియా, ఎస్.కె ఖాసిం భాయ్,ఎస్.కె లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## దర్గాఖలీజ్‌ఖాన్ అండర్ పాస్ రహదారికి తాత్కలిక మరమ్మత్తులు చేయించిన కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా అవసరాలకు అనుగుణంగా సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయిస్తున్నామని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్ అన్నారు. కిస్మత్‌పూర్ 122 డివిజన్ పరిధిలోని దర్గాఖలీజ్‌ఖాన్--హిమాయత్‌సాగర్ ఔటర్‌రింగ్ రోడ్డు అండర్‌పాస్ వద్ద ఉన్న రహదారి గుంతలమయంగా మారి తీవ్రంగా దెబ్బతింది. ఈ మార్గం ద్వారా ముస్లీం సోదరులు శ్మాశానవాటికకు వెళ్లాల్సి ఉండటంతో వర్షపు నీరు, బురద, గుంతల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ముస్లీం సోదరులు నిరుడు శేఖర్‌ముదిరాజ్ దష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే స్పందించిన నిరుడు శేఖర్‌ముదిరాజ్ సొంత ఖర్చులతో రహదారిపై వెట్ మిక్స్ మిశ్రమం పోసి తాత్కలిక మరమ్మత్తులు చేయించారు. ప్రజల సమస్య పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటూ వారికి అండగా నిలుస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షనవాజ్, మాజీ వార్డు సభ్యులు శాదత్‌బేగ్, సాయియాదవ్, ప్రేమ్‌కుమార్, ఈగ లక్ష్మణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి

- యెల్దుర్తి నుండి మెదక్ వరకు రహదారి పనులు వెంటనే ప్రారంభించాలి
- రహదారి దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- నర్సాపూర్-మెదక్ రహదారి 4 లేన్లకు డిమాండ్
- తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ అవసరం
- ఘనపూర్ ఆయకట్టులో నీటి కొరత
- 0.3 టీఎంసీ నీటి విడుదలతో పంటల రక్షణ
- రైతుల కోసం అత్యవసర చర్యలు కోరిన ఎమ్మెల్యే



**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 18:** నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మా రెడ్డి అసెంబ్లీలో ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యెల్దుర్తి నుండి మెదక్ వరకు పిల్లికొట్టాల మార్గంలో ఉన్న రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ఆమె కోరారు. రహదారి దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోజువారీ ప్రయాణం కష్టసాధ్యంగా మారిందని తెలిపారు. అత్యవసర సేవలు కూడా ఆలస్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, నర్సాపూర్ నుండి మెదక్ వరకు ఉన్న రహదారిని 4 లేన్లుగా విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఈ విస్తరణ అత్యవసరమని తెలిపారు. రహదారి అభివృద్ధి ద్వారా ప్రజలకు సురక్షిత ప్రయాణం కలుగుతుందని చెప్పారు.

ఇక రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ, ఘనపూర్ ఆనకట్టు ఆయకట్టు పరిధిలో పంటలు చివరి దశలో ఉండగా నీటి కొరత తీవ్రంగా ఉందని వెల్లడించారు. సింగూరు ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ ఆనకట్టకు సుమారు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేస్తే లక్ష ఎకరాల్లో ఉన్న పంటలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిని అసెంబ్లీలో కోరుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల పంటలను రక్షించేందుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి కోరారు.

# ఎస్సీ పథకాల అమలుకు బ్యాంకర్ల సహకారం అవసరం: అడిషనల్ కలెక్టర్ పాండు

- స్వయం ఉపాధి యూనిట్లకు వేగంగా రుణాల మంజూరు
- కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం
- 2025--26 కార్యాచరణ ప్రణాళికపై చర్చ
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ
- బ్యాంకులు త్వరితగతిన కాన్సెంట్ ఇవ్వాలి
- అధికారులతో సమన్వయం అవసరం
- ఎస్సీ ఆర్థికాభివృద్ధికి పథకాల ప్రాముఖ్యత
- సబ్సిడీతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 18:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాల కింద జిల్లాకు కేటాయించిన యూనిట్లకు బ్యాంకులు వేగంగా రుణాలు మంజూరు చేసి లబ్ధిదారులకు పూర్తి సహకారం అందించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల కార్యాచరణ ప్రణాళిక 2025--26 కింద సంగారెడ్డి జిల్లాకు మంజూరైన యూనిట్లకు రుణాల మంజూరుపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నర్సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్‌తో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ప్రభుత్వం సబ్సిడీతో అమలు చేస్తున్న ఈ పథకాల కింద బ్యాంకులు సమయానికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటారని, అనంతరం స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీ ద్వారా అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు బ్యాంకులు త్వరితగతిన కాన్సెంట్ ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని, పథకాల అమలులో ఎటువంటి ఆలస్యం లేకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధికి ఈ పథకాలు ఎంతో దోహదపడతాయని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, రుణ సదుపాయాలతో లబ్ధిదారులు స్వయం ఉపాధి ఏర్పరుచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా బ్యాంకులు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ పాండు కోరారు.


# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు

### రాజేంద్రనగర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు



గండిపేట(క్రైం మిర్రర్): భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ సర్కిల్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలని రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజులలో ఆరు గ్యారెంటీలు పూర్తి చేస్తామని చెప్పి గడిచిన రెండున్నర సంవత్సరాలల్లో గ్యారంటీల్లో పూర్తిగా అమలు కాలేదన్నారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు రావడం లేదన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతు భరోసా, భూ సమస్యలు వంటి అనేక హామీలు ఇప్పటికి అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకోని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాశ వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఇంచార్జ్ వై శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి,జిల్లా సెక్రటరీ మల్లేష్ యాదవ్, రాష్ట్రం ఎస్సీ మోర్చా కోరని సదానంద్, అడికె రాజు, షాబాద్ విజయ్, అడిగె మహేందర్, సులిగే విట్టల్,హరికిషన్ జి,అడికె జనార్ధన్, బాబురావు,కోరని క్రాంతి,శ్రీకాంత్ రెడ్డి, రవీందర్, డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్, సులిగే వెంకటేష్, వినయ్ రెడ్డి, పాండు యాదవ్,విక్రమ్ చారి,రావుల భాస్కర్,సంతోష్ గౌడ్,సురేందర్, రాజశేఖర్ రెడ్డి, పవన్, రాజు పైల్వాన్,సరిత రెడ్డి, కవిత, రాకేష్ గౌడ్,పద్మావతి, యాదగిరి, రామారావు,విజయ్ యాదవ్, రాజు రెడ్డి,శివకుమార్, భాష, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు “కొడాలి గోవిందరావు గారి జన్మదిన ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.....



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి లో ఈరోజు సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి “పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి”అనుచరుడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువనేత కొడాలి గోవిందరావు గారి జన్మదిన సందర్భంగా నేలకొండపల్లి సెంటర్ లో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు,సెంటర్ లో కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ యువజన నాయకులు మాజీ వార్డు మెంబర్ వాకా శ్రీనాధ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి ఉపేందర్,సర్పంచ్ కుక్కల నరేష్,వార్డు మెంబర్లు కూరకుల నాగేశ్వరరావు,మన్నే నరేష్,కొడిరెక్క వినోద్,వైస్ సర్పంచ్ నాగ ప్రసాద్,వంగవీటి రవి,దీజ సెల్ నాయకులు,వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు,ముక్కంటి, మెళ్ళచేర్వు నాగేశ్వరరావు, కొమ్మూరి నరేష్, ముస్లిం మైనార్టీ నాయకులు సుబాన్,శ్రీను, వెంకటేశ్వర్లు,కడియాలు నరేష్,మరియు టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తాం

### మల్లేష్‌యాదవ్, సాబాద విజయ్‌కుమార్

గండిపేట(క్రైం మిర్రర్): భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి మల్లేష్‌యాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సాబాదా విజయ్‌కుమార్‌లు అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని బీజేపీ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు అడికే మహేందర్, అడికే రాజు, వినయ్‌రెడ్డి, హరికృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

### ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్,మార్చి 18, క్రైమ్ మిర్రర్ :** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రజలందరికీ 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో ఏడవ వార్డును మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని అన్నారు. ప్రతి ఇంట సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవానికి శ్రీ గాయత్రి పోదుపు సంఘం ఆధ్వర్యంలో విరాళం అందజేత



**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో ఈ నెల 27న నిర్వహించనున్న సీతారామ కళ్యాణ మహోత్సవానికి శ్రీ గాయత్రి పోదుపు సంఘం ఆధ్వర్యంలో విరాళం అందజేశారు. సంఘం అధ్యక్షులు ఏదిరే శ్రీనివాస నాయకత్వంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు రూ.21 వేల చందాగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఏర్వ కుమారస్వామి, సహాయ కార్యదర్శి దశపతి రాజు, సలహాదారులు కూడికల గణమ్మ, సభ్యులు ముదిగొండ సత్యనారాయణ, అదేట్ల నరేష్, సగ్గం మహేష్, గంజి మార్కండేయ, ఏసాల శివ, దేవాలయ ప్రతినిధులు సంగ్గిశెట్టి లక్ష్మణ్, దస బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియూ) ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపోలో సంతకాల సేకరణ

**గండిపేట(క్రైం మిర్రర్):** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ( సిఐటియు ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ బస్సులు ఆర్టీసీలకు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానపరమైన మార్పులు చేయాలని కార్యాచరణలో భాగంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ( సిఐటియు ) డిపో కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ బస్సు డిపో ముందు డిమాండ్లతో కూడిన బ్యానర్ పైన కార్మికుల సంతకాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీలో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ప్రైవేట్ కార్పొరేటర్లకు కాకుండా ఆర్టీసీలు విద్యుత్ బస్సులు కొనే విధంగా విధానములో మార్పులు చేయాలన్నారు. ప్రైవేట్ విద్యుత్ బస్సులు రావడం వల్ల కార్మికులు ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఏర్పడుతుంది అన్నారు. హైదరాబాద్ రీజియన్ లో ఇప్పటికే నడుస్తున్న ఎలక్ట్రికల్ బస్సుల వల్ల మెకానికులు మిగులుగా తేలారని వారిని కండక్టర్లుగా డ్రైవర్లుగా చేయాలని ఉత్తర్వులు జారీ చేసినారు అని అన్నారు. కార్మికులకు రావలసిన 2021 2025 వేతన సవరణను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఆర్టీసీలోని యూనియన్ల పై ఆంక్షలు ఎత్తివేసి యూనియన్ కార్యకలాపాలను అనుమతించాలని కోరారు. 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్స్ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు పని భారముతో సతమతమవుతున్నారని శాస్త్రీయమైన సర్వే చేసి సరైన రన్నింగ్ టైం ఇవ్వాలని కోరారు. కార్మికులపై వేధింపులను ఆపాలని అన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో బ్యానర్ పై సంతకాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎం సూర్య, బి అగ్రయ్య, ఎన్ పాపయ్య, బి వెంకటయ్య, అశోక్, కార్మికులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# మొక్కజొన్న రైతు కన్నీరు పెడుతుంటే కాంగ్రెస్ సర్కార్ చోద్యం చూస్తోంది: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ధ్వజం

**మక్కా రైతును నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం: నిరసన తెలియజేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**





**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న (మక్కా) రైతులకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో గన్ పార్క్ వద్ద ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు చేతుల్లో మొక్కజొన్న కంకులు పట్టుకుని నిరసన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంట మార్పిడి పేరుతో రైతులను మొక్కజొన్న సాగు చేయాలని ప్రోత్సహించి, ఇప్పుడు పంట చేతికి వచ్చాక కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. మార్కెట్‌లో క్వింటాల్ మొక్కజొన్నకు కనీస మద్దతు ధర లభించక, దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొని, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పిలుపు మేరకు మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఇప్పుడు గాలికొదిలేశారు. కనీసం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించకపోవడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శించారు. మార్కెట్‌లో మద్దతు ధర లేక రైతులు క్వింటాల్‌కు రూ. 1700 – 1800 కే దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ. 500 బోనస్ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. తక్షణమే ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను (ఏఐసీసీ /మార్కుఫెడ్ ) ప్రారంభించి రైతులకు భరోసా ఇవ్వాలని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ డిమాండ్ చేశారు. రైతుల గోడును అసెంబ్లీలో వినిపించకుండా అడ్డుకోవడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది.

- తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరవాలి.
- ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లించాలి.
- మద్దతు ధర కంటే తక్కువకు కొంటున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తయ్యే వరకు, రైతు ఖాతాలో చివరి పైసా పడే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని" బిఆర్ఎస్ పార్టీ నేతలు తెలిపారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ ముందుంటుంది

**బీఆర్ఎస్ నాయకుల శాంతియుత నిరసన**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని ఉద్యమించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మణికొండ శివపుర కాలనీ ప్రధాన రహదారి కూడలిలో ఆర్‌టిఏ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య అధికంగా పెరుగుతుందని దీనిని వెంటనే ఇక్కడ నుంచి తరలించాలని బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మా కాలనీ మాకు ముద్దు ఆర్‌టిఏ ఆఫీసు ఇక్కడ వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌టిఏ ఆఫీసు కారణంగా ట్రాఫిక్ సమస్య ఎంతగానో పెరిగిపోతుందన్నారు. అందుకు స్థానిక ప్రజలు ప్రత్యేకించి మహిళలు, వయోజనులు, పాఠశాలల విద్యార్థులు భీభత్సంగా ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం ట్రాన్స్?పోర్ట్? డిప్యూటీ కమిషనర్ సదానంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి కార్యాలయం ప్రాంతంలో సెక్యూరిటీని పెంచి ప్రజలకు ఇబ్బంది రాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, జైరామ్, కిరణ్, భానుచందర్, రాజేంద్రప్రసాద్, మహిళా నాయకురాళ్లు విజయలక్ష్మి, షకీలారెడ్డి, శ్యామలెట్ రేఖ, మంజుల, దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**



**చౌటుప్పల్,మార్చి 18, క్రైమ్ మిర్రర్ :** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రజలందరికీ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, ఈ సంవత్సరం కూడా విజయవంతంగా సాగిపోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

## సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 18(క్రైమ్ మిర్రర్):** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రజలందరికీ సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, ఈ సంవత్సరం కూడా విజయవంతంగా సాగిపోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ముగిసిన శిక్షణ కార్యక్రమం





**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిధిలోని సామాజిక విజ్ఞాన కళాశాల ఆధ్వర్యంలో వనరుల నిర్వహణ, వినియోగదారుల శాస్త్ర విభాగము సంయుక్తంగా వెదురుతో హస్తకళల తయారీ, అటవీ యేతర ఉత్పత్తుల ప్రాసెసింగ్ మీద నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుంచి జరిగిన ఈ కార్యక్రమం ఆరు రోజుల పాటు నిర్వహించారు. ఈ ట్రైనింగ్ ముగింపు సమావేశం బుధవారం చేపట్టారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాము సంగారెడ్డి జిల్లాలో జరిగింది . ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు ఆర్థికంగా సహాయం అందించిన వారు తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన మరియు టెక్నాలజీ మండలి (టీజీ కాస్ట్ ) సైన్స్ అండ్ టెక్నాలజీ తెలంగాణ ప్రభుత్వం. ఈ ముగింపు సమావేశంలో అసోసియేట్ డీన్ డాక్టర్ వి విజయలక్ష్మి ,భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డి, సురక్ష సేవా సంఘం అధ్యక్షుడు కే .గోపి శంకర్ యాదవ్, ప్రెసిడెంట్ ప్రశాంత్, శ్రీమతి సిహెచ్ స్నేహలత అసిస్టెంట్ ప్రొఫెసర్,ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్కి ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్, శిక్షకుడు మహమ్మద్ మజార్, హారతి గ, తులసి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వి విజయలక్ష్మి మట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న ల్యాంషేడ్, లాండ్రీ బాస్కెట్లను తయారు చేస్తూ వాటిని అమ్మి ఆర్థికంగా ఎదగవలసిందిగా సూచించారు. సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల కోసమే తాను కట్టించిన ఈ ట్రైనింగ్ హాలు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించడానికి ఉపయోగపడినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు . ఈ శిక్షణ కార్యక్రమం చాలా ఉపయోగకరమైందని అన్నారు.

# అత్తాపూర్‌లో జోనల్ కమిషనర్ పర్యటన



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్‌లో పారిశుధ్య పరిస్థితులను సమీక్షించేందుకు జోనల్ కమిషనర్ మందా మకరందు పర్యటించారు. ఈ పర్యటనలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య, డిఈఈ తిరుపతి, ఏఈఈ అవిష్ తివారి, ఇతర పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు. పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పరిధిలోని ముఖ్య ప్రాంతాలను పరిశీలిస్తూ, అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను జోనల్ కమిషనర్ సమీక్షించారు.ప్రతి రోజూ ఎలాంటి విరామం లేకుండా క్రమం తప్పకుండా వీధి ఊడ్చివేత, ఇతర పారిశుధ్య కార్యకలాపాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అదే విధంగా పివిఎన్ఆర్ ఫ్లై?ల ఓవర్‌పై పరిశుభ్రతను ఖచ్చితంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల వెంట పేరుకుపోయిన నిర్మాణ, కూల్చివేత(సిఅండ్‌డి) వ్యర్థాలను తక్షణమే తొలగించాలని ఆయన ఆదేశించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రవాణా సౌలభ్యం మెరుగుపడుతుందన్నారు. అదనంగా పారిశుధ్య పనులపై పర్యవేక్షణకు మరింత బలోపేతం చేయాలని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు పెంచాలని, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచుతూ, పబ్లిక్ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నియంత్రిచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్తాపూర్ సర్కిల్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని జోనల్ కమిషనర్ పేర్కొంటూ సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.